## యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి



**రావులపాలెం మార్చి 10 నవభూమి:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ , డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ కొత్తపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు మరియు యువతతో కలిసి యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులువైయస్ జగన్మోహన్ రెడ్డి మార్చి 12వ తేదీన యువత పోరు అనే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది ఆ కార్యక్రమానికి అందరూ వచ్చి జయప్రదం చేయాలని కోరారు .రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టేందుకు మేధావులు మౌనం విడాలని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు... రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసత దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు...కూటమి ప్రభుత్వ విధానాల వల్ల పేద విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు...ఈ పరిస్థితులను ప్రశ్నించేందుకు రాష్ట్రంలో మేధావులు మౌనం వీడాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ





**ఆత్మకూరు నవభూమి :**జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గం ఏ ఎస్ పేట జనసేన పార్టీ అధ్యక్షులు సయుద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో మార్చి 14 జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్స్ కు ఉపయోగపడే పాడ్స్, పెన్ను, స్కేల్ లను స్థానిక పేట జనసేన అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు సహకారంతో అందించారు. నెల్లూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ , కృష్ణారెడ్డి , రవి , జమీర్ , చదలవాడ హరీష్ కుమార్ , శ్రీమతి చదలవాడ మృదుల, సంగం మండల జనసేన పార్టీ సీనియర్%ఠ% ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ , జనసేన పార్టీ ఆత్మకూర్ టౌన్ నాయకులు గడ్డం వంశీ కుమార్, జనసేన పార్టీ ఆత్మకూరు రూరల్ నాయకులు వెంకటేశ్వర్లు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గం ఏ ఎస్ పేట మండలం అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు , ఆత్మకూరు నియోజకవర్గ నాయకుల చేతుల మీదుగా జనసేన పార్టీ ఆవిర్భావ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఏఎస్పేట మండలం నుంచి భారీ ఎత్తున ఆవిర్భాసభకు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. కార్యక్రమంలో పేట మండలం నాయకులు భాను చంద్ర,కోటయ్య,నయబ్,చంద్రారెడ్డి,నవాజ్ తదితరులు పాల్గొన్నారు ..

## నవభూమి కథనానికి స్పందన

### ఎట్టకేలకు మురుగును తొలగించిన సర్పంచ్, పంచాయతీ అధికారులు

**నవభూమి దిన పత్రికకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు**



**కౌతాళం, మార్చి10(నవభూమి):** మండలకేంద్రమైన కౌతాళంగ్రామం లోని హనుమాన్ నగర్ జమ్మి చెట్టు వద్ద డ్రైనేజ్ సమస్య నెలకొనడంపై నవభూమి దిన పత్రికలో సోమవారం "పేరుకు పోయిన మురుగునీటిని తొలగించండి సారూ " అనే వార్తా కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాదాచారి సహకారంతో సర్పంచ్ పాల్ దినకర్ సకాలంలో స్పందించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా సిమెంట్ కల్వర్టు పైప్ లైన్ వేసి సమస్యను పరిష్కరించారు. అలాగే గత వారంలో దోమల నివారణకై ఫాగింగ్ చేయించామన్నారు. ప్రజలు కూడా పంచాయతీకి సకాలంలో ఇంటి పన్నులు,కొళాయి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నవభూమి దినపత్రిక లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారం కావడంతో నవభూమి దిన పత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జంపాపురంలో శ్రీ బసవేశ్వరస్వామి రథోత్సవం

**కోసిగి.మార్చి10 (నవభూమి) :**కోసిగి మండలం పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన కొలిచేవారికి కొంగు బంగారమై శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం సోమవారంనాడు కన్నులపండుగగా జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయమును రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.స్వామి వారికి సైతం ప్రత్యేక అలంకరణ చేశారు.ఉదయంనుండే గ్రామ ప్రజలే కాకుండా కర్ణాటక, తోపాటు ఇతర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం వేలాది మంది హర్షధ్వనుల మధ్య స్వామి వారి రథం ను స్వామి వారి సన్నిధి వరకు లాగి యాదస్తానంలో ఉంచారు.రథోత్సవానికి కూటమి నాయకులు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్రారెడ్డి, సోదరుడు రామకృష్ణ రెడ్డి, సాగునీటి సంఘం మండల అధ్యక్షుడు ఆనంతసేనరెడ్డి, కుబేరరెడ్డి ,టీడీపీ మండల నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేశ్, వక్రాని వెంకటేశులు ,హాజరుకాగా వైసీపీ నుండి ప్రదీప్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి ఎంపిపి ఈ రన్న ,బసిరెడ్డి లు హాజరయ్యారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రమోహన్ తన సిబ్బందితో గట్టిపోలిస్ బందోబస్తు నిర్వహించారు.



### ఉపాధి హామీ కింద కేటాయించిన

## లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, మార్చి 10 : నవభూమి :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై డ్వామా పిడి, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఏపీడీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లకు సంబంధించి 1,901 మంజూరు కాగా, 210 పెండింగ్ ఉన్నాయని, బీటీ రోడ్లకు సంబంధించి 9 మంజూరు కాగా, 3 పెండింగ్ ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. సిసి డ్రైన్స్ కి సంబంధించి 470 మంజూరవగా, 182 గ్రౌండింగ్ కాగా, మిగిలిన వాటిని గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. పశువుల షెడ్లకు సంబంధించి 1,737 మంజూరు కాగా, 492 పెండింగ్ ఉన్నాయని, వాటిని ఏర్పాటు చేయాలన్నారు. పశుగ్రాసం పెంచడానికి సంబంధించి 1,000 ఎకరాలలో చేపట్టాలని లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 31 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పల్లె వనాలకు సంబంధించి 31 చేపట్టాల్సి ఉందని, వాటిని ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న 72 ఫీల్డ్ అసిస్టెంట్లు/ సీనియర్ మేట్లను వారం రోజుల్లో నియమించాలన్నారు. లేబర్ బడ్జెట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫారంపాండ్ పనులకు సంబంధించి 8,670 లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 5,341 పూర్తి కావడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసుకుని పనులను గ్రౌండింగ్ చేయాలన్నారు. 7,862 వ్యక్తిగత ఇంకుడు గుంతలు చేపట్టాలని లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 5,320 ఇంకుడు గుంతలు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని మార్చి 15 లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. అమృత్ / మినీ అమృత్ సరోవర్ పనులకు సంబంధించి 763 మంజూరు కాగా, 396 పూర్తి కావడం జరిగిందని, మిగిలినవి వారంలోపు గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు సంబంధించి 400 మంజూరు కాగా, 354 పూర్తిగా కావడం జరిగిందని, మిగిలినవి 46 గ్రౌండ్ కావాలని ఆదేశించారు.జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి సర్వే, ఎనర్జీ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, వార్డు ఎనర్జీ అసిస్టెంట్లు, తదితరులు తక్కువగా అటెండెన్స్ నమోదు చేస్తున్నారని, సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు పూర్తిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ సేవా సర్వీసెస్, చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ కు సంబంధించి పెండింగ్ పూర్తి కావాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి పెండింగ్ ఉన్న 21,883 మంది సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పి4 సర్వేకు సంబంధించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా సమగ్ర అభివృద్ధికి

## రూ10 వేలకోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి




**కోసిగి.మార్చి 10 (నవభూమి) :**కోసిగి తహశీల్దార్ కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్య వేదిక లో డిమండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రుద్రగౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మండల కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందని. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఫిబ్రవరి 28వ తేదీ నాడు 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని వారు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు, నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని సాగునీటి ప్రాజెక్టుకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా కూటమి ప్రభుత్వం విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా నమోదు కావడం చాలా బాదకరం, ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి హెచ్ ఎల్ సి కాలువ లకు, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుంది.బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయం అని విమర్శించారు.,ఇందులో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

### షుగర్ రైతులు, కార్మికుల బకాయిలు

## తక్షణమే విడుదల చేయాలి:సిపిఎం

◆ **రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం క్రింద 35 కోట్లు, ఆధునీకరణ కై 350 కోట్లు విడుదల విడుదల చేయాలి**

◆ **సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో పర్యటన**



**మాడుగుల మార్చి 10 నవభూమి :**గోవాడ షుగర్ ఫ్యాక్టరి రైతులు , కార్మికులకు తక్షణమే భకాయిలు చెల్లించాలని,ఆదుని కరణకు 350 కోట్లు తక్షణ సాయం 35 కోట్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనువాసురావు డిమాండ్ చేసారు. సోమవారం గోవాడ షుగర్ ఫ్యాక్టరిని సందర్శించి చేరుకు రైతులతో మాట్లాడారు.రాష్ట్రంలోనే సహకార రంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడంలో తీవ్ర వైఫల్యం చెందిందని తెలిపారు.దీని పర్యవసానంగా రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని అన్నారు.రాష్ట్రంలో సహకార రంగంలో మిగిలిన ఏకైక గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ని కాపాడకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జపం చేస్తున్న చంద్రబాబు గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరణ కు ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు, ఆధునీకరణ కై 350 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ వద్ద ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటున్న స్థానిక ఎంపీ సిఎం రమేష్ ఫ్యాక్టరీ కోసం ఎందుకు మోడీని అడగట్లేదని అన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పదేపదే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న సిఎం రమేష్ షుగర్ ఫ్యాక్టరిలను ఆదుకుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని ఎందుకు అమలు చేయలేదని అన్నారు.రైతులు,కార్మికుల కష్టంతో నిర్మించబడి ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కోసం ఒక్కసారైనా ఎందుకు ఢిల్లీ వెళ్లలేదని అడిగారు.ఫ్యాక్టరీని మూసివేస్తే దీనికి ఎలా సొంతం చేసుకోవాలనే ఆలోచన ఇక్కడ ప్రజాప్రతినిధులకు ఉన్నట్టు కనిపిస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే దీన్ని పూర్తి సామర్థ్యం తో నడుపుతానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫ్యాక్టరీ నేటి ఉన్న దుస్థితి నుంచి బయట పడేయటానికి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చర్చించి నిధులను ఎందుకు రాబట్లేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని సహకార రంగంలో ఉండే ఏకైక ఫ్యాక్టరీని కాపాడడం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఫ్యాక్టరీ ఆధునీకరణ, రైతులు, కార్మికుల బకాయిల కోసం పెద్ద ఎత్తున పోరాడుతుందని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. లోకనాథం మాట్లాడుతూ ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం కన్నతల్లి లాంటి షుగర్ ఫ్యాక్టరీ. నేడు మూసివేత దిశగా తీసుకొని వెళ్ళటం అన్యాయం అన్నారు. ఫ్యాక్టరీ ఆధునికరణ, నిధులు విడుదల కై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, ఆర్ శంకర్రావు, జి శ్రీ రామ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వి. శ్రీనివాస రావు, జి. వరలక్ష్మి, ఈ. నరసింహమూర్తి, దొర, దేముడు నాయుడు, గండి నాయనబాబు, కర్రి అప్పారావు, సాంబశివరావు, నాగిరెడ్డి సత్యనారాయణ,ఇర్లే నాయుడు వి సూర్య నారాయణ అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా బాల మందిర్‌లో మహిళ దినోత్సవ వేడుకలు



**కొత్తపేట మార్చి నవభూమి:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ సోమవారం మహిళ దినోత్సవ పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట పంచాయతీ సర్పంచ్ శ్రీమతి బూచి జయలక్ష్మి గారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలని చెప్పారు.మన ప్రపంచంలో స్త్రీ తన పాత్రను అనేక విధాలుగా పోషిస్తుందని తల్లిగా చెల్లిగా భార్యగా బిడ్డగా ఇలా ఎన్నో రకాలు పాత్రలు పోషిస్తున్నారు. అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు వారి చిత్రపటాలతో బహుమతులతో సత్కరించారు. ఉపాధ్యాయులు అంతా కలిసి కరస్పాండెంట్ అనురాధ గారిని సర్పంచ్ గారిని బహుమతులతో సత్కరించారు.

## తమ్మవరంలో ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాఫర్ చోరీ !



**తమ్మవరం, మార్చి 10 (నవభూమి) :**తమ్మవరంలో స్థానిక చర్చి రోడ్డు నందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను దొంగలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్‌ను తీసుకువెళ్లిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. స్థానిక లైన్మెన్ సమాచారంతో విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వెళ్లి చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించారు. సుమారు ట్రాన్స్ఫార్మర్ లో 30 కేజీల వరకు కాపర్ దొంగిలించబడిందని ఆయన చెప్పారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి !



**అద్దంకి, మార్చి 10 (నవభూమి):** అద్దంకిలో అంబేద్కర్ భవనం నందు సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని అన్నారు. నేడు సావిత్రిబాయి స్ఫూర్తితో ఎంతో మంది మహిళలు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారు గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూనూరి నరేంద్ర, రోశయ్య, హేబేలు, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**కోసిగి.మార్చి10 (నవభూమి) :**కోసిగి తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులకు సంబంధించి 3 ఫెస్ విద్యుత్ సరఫరాలో మంగళవారం నాడు కొంత అంతరాయం ఉంటుందని కోసిగి విద్యుత్ శాఖ ఎఈ వీరేశ్ తెలిపారు. కర్నూల్ నుండి గూడూరు కు వచ్చే 132 కె,వి,లైను కండక్టర్ మార్చుతున్న కారణంగా ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి,4 గంటల వరకు రైతులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.కనుక రైతులు గమనించి సహకరించాలని వీరేశ్ కోరారు.

## నామినేషన్ వేసి సీఎం బాబును కలిసిన వీర్రాజు

**అమలాపురం. . మార్చి 10(.నవభూమి ప్రతినిధి)** ఏపీ . ఎమ్మెల్సీ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బిజెపి నేత స్వామి వీర్రాజు సీఎం నారా చంద్రబాబునాయుడు సచివాలయంలో కలిశారు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మంత్రి సత్య కుమార్ బిజెపి ఎమ్మెల్యేలు ఇతర నేతలతో కలిసి సీఎంతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా సో ము వీర్రాజును సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.





# బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**బాపట్ల-నవభూమి :** నగరం మండలం,నగరం గ్రామం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన అగ్రవర్ణ కులానికి చెందిన మరక అప్పారావు కుమారుడు వినయ్‌ని కఠినంగా శిక్షించి ఆ అమ్మాయికి ఎక్స్‌గ్రేషియా న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం జేసీకి వినతిపత్రం అందజేశారు.ఇటీవల నగరం మండలం నగరం గ్రామం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న ఎరుకల కుటుంబానికి చెందిన దేవరకొండ రమణ శ్రీనివాసుల కుమార్తె (11) మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన మరక వినయ్‌ని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం తరపున న్యాయం చేయాలని వేడుకుంటున్నామన్నారు.ఆ కుటుంబం కాయ కష్టం చేసుకుంటూ జీవనం గడుపుతున్న తరుణంలో ఇటువంటి సంఘటన కుటుంబానికి జరగటం ఎంతో బాధకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం బాధితురాలు పట్ల దయ చూపించి ఎక్స్ గ్రేషియా,ఉండటానికి నివాసిత స్థలము,బతకటానికి ఆ కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం,రెండు ఎకరాల వ్యవసాయం భూమి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీ వైఎస్ఎస్ స్టేట్ సెక్రటరీ పాకల రాజేష్ కుమార్,ఏపీ వైఎస్ఎస్ డిస్టిక్ యూత్ ప్రెసిడెంట్ బచ్చు భరత్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోట చక్రవర్తి,ఏపీ వైఎస్ఎస్‌వైస్ ప్రెసిడెంట్ కందరకొండ రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తా

### నెల్లూరు సిటీ ప్రెసిడెంట్ నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

### నెల్లూరు సిటీ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం



**నెల్లూరు,మార్చి 10, (నవభూమి):**కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నూతన కమిటీని పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి విజయ వాడలో ప్రకటించినట్లు నెల్లూరు సిటీ ప్రెసిడెంట్ నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనరల్ సెక్రెటరీ గా వావిటపర్తి సుధీర్, ఉపాధ్యక్షులుగా కే సంజయ్ కుమార్,షేక్ అల్లా బక్షు ఇర్ఫాన్,చాగంటి సుస్మిత రెడ్డి,సెక్రటరీగా డాక్టర్ ఎన్ ప్రసాద్,జాయింట్ సెక్రెటరీ నాగిరెడ్డి రాజేష్,ట్రెజరర్ గా చీపినాపి ధనుంజయ్‌ఎంపికైనట్లు తెలిపారు.షర్మిల రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీని నెల్లూరు సిటీలో బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సంవిధాన్ రక్షక్ అభయాన్ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామన్నారు.డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి నూతనంగా ఎంపికైన కమిటీకి శు భాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జిల్లాలో అన్ని కమిటీలు ఉత్సాహంగా కలిసి పనిచేస్తాయని, ప్రజల సమస్యలు గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని చేవూరు అన్నారు.

# నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలి

### ఎస్పీ తుషార్‌డూడి





**బాపట్ల-నవభూమి :** నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఫిర్యాదీదారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి,వారి అర్జీలను పరిశీలించి,చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు.సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలన్నారు.పోలీస్ స్టేషన్‌లకు,కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సెల్‌కు పంపాలన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం కుటుంబ కలహాలు,అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు,భూ వివాదాలు,ఆర్థిక లావాదేవీ మోసాలు,ఇతర పలు సమస్యలతో మొత్తం 89 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, పిజిఆర్ఎస్ సెల్ ఎస్సై శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీ రిక్రూట్‌మెంట్ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

**బాపట్ల -నవభమి :** డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ కొరకు అర్హులైన బాపట్ల జిల్లాకు చెందిన బిసీ,ఈబిసీ కులములకు చెందిన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తులు 10వ తేది నుండి వెనుకబడిన తరగతుల సంక్షేమము,సాధికారిత అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఉచిత ఆన్లైన్ శిక్షణ కొరకు టెట్ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్ధులు మాత్రమే అర్హులన్నారు. టిటిసి మార్కుల ఆధారంగా అభ్యర్థులును ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపిక కాబడిన అభ్యర్ధులకు ఉచిత ఆన్లైన్ శిక్షణా నిర్వహిం చబడునన్నారు. అర్హులైన అభ్యర్ధులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి,టిటిసి మార్కుల లిస్ట్,టెట్ మార్కుల లిస్టు,కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము (తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.1,00,000 లోపు మాత్రమే), ఆదార్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్,2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 9866251789,6309335544 వెనుకబడిన తరగతుల సంక్షేమము,సాధికారిత అధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# బాపట్ల పురపాలక సంఘానికి బుల్‌డోజర్ మూడు ట్రాక్టర్లు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘం ద్వారా నూతనంగా కొనుగోలు చేసిన బుల్ కంపెనీకి చెందిన బుల్‌డోజర్, మూడు కొత్త ట్రాక్టర్లు సోమవారం పురపాలక కార్యాలయంకు చేరుకున్నాయి. మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు.సాధ్యమైనంత త్వరలోనే వీటిని పట్టణ పారిశుద్ధ్య పనుల నిమిత్తమై అందుబాటులోకి తీసుకొస్తామని మునిసిపల్ కమీషనర్ తెలిపారు.



# అర్జీలపై ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి





### జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జ్కెన్

**బాపట్ల-నవభూమి :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వచ్చిన అర్జీలపై ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జ్కెన్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారంలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లాలో వ్యవసాయ పంటల కోతలు పూర్తయినందున జిల్లాలో నీటి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.జిల్లాలో పి4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.పిఆర్ కోడ్ ప్రతి ఒక్కరు స్కాన్ చేసి సంబంధిత వివరాలను పూర్తి చేయాలని ఆయన చెప్పారు.క్యూఆర్ కోడ్ సంబంధించి జిల్లా అధికారులు గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది అందరు కూడా కార్యాలయనికి వచ్చే ప్రజలతో క్యూఆర్ స్కాన్ చేయించి వివరాలను నమోదు చేయాలని ఆయన చెప్పారు.బాపట్ల జిల్లాలో 19వేల మంది సిబ్బంది ఉన్నారని అందరిచేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించాలని ఆయన చెప్పారు.జిల్లాలో 2 లక్షల మంది ప్రజలతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించవలసిన లక్ష్యం ఉందని ఆయన చెప్పారు.హౌస్ హెల్డ్ సర్వే డేటా మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వ సర్వేల నమోదులో వేటపాలెం మండలం వెనుకబడి ఉందని ఆయన అధికారులకు చెప్పారు.ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం పి4తో ప్రతి ఇంటికి అభివృద్ధి జీవితానికి ప్రగతి అనే వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వయం సహాయక సంఘాల ద్వారా సైనిక వెల్ఫేర్ ఫండ్ కోసం సేకరించిన రూ.10.30 లక్షల రూపాయల చెక్కును జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు.సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కోసం కృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్‌ను ఏపీఎంలు ఏసీలను జాయింట్ కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ పద్మజ,డ్వామా ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన మునిసిపల్ కమీషనర్ రఘునాధరెడ్డి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులో సోమవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి పర్యటించారు. స్థానిక సి.బి.జెడ్.చర్చివద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసి కార్మికులతో మాట్లాడి వార్డులో ప్రతిరోజు నిర్వహిస్తున్న పారిశుధ్యంపై నేరుగా వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు.వార్డులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో మాట్లాడారు.పట్టణంలో పారిశు ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు.త్రాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు.వార్డులో స్వయంగా తిరిగి త్రాగునీటి సరఫరా గురించి ప్రజలనే అడిగి వివరాలు తెలుసుకున్నారు.లీకులను గుర్తించి సత్వరమే వాటిని బాగు చేయాలని సూచించారు.ప్రతిరోజు సాంకేతిక పరీక్షలు ల్యాబ్‌లో చేసిన తదుపరి పూర్తి సురక్షితమని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పట్టణానికి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.అనంతరం సూర్యలంక రోడ్డులోని గాయత్రి అపార్ట్మెంటు వద్ద చెత్త లోడిరగ్ పాయింట్‌ను పరిశీలించారు.రోడ్లపై ఎక్కడా కూడాను చెత్త నిల్వలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.రోడ్లపై,రోడ్ల మార్జిన్‌లపై చెత్త నిల్వలు లేకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇనుప కంచె మెష్‌లలో మాత్రమే చెత్త డబ్బాలను ఉంచాలని పారిశుధ్య కార్మికులకు చెప్పారు.అనంతరం ఇమ్మడిశెట్టివారిపాలెం సచివాలయం ముందు సందర్శించిన ఆయన పి4 సర్వేను గురించి సచివాలయ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన,క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు సుందరీకరణ పనులను పరిశీలించారు.వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.



### రాజధాని అమరావతికి రుణాలు..

# కేంద్రం కీలక ప్రకటన



**అమరావతి-నవభూమి :** రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఆంధ్రప్రదేశ్ ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్‌కు ఆయన తెలిపారు. సోమవారం లోకసభలో వైసీపీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఆ క్రమంలో అందుకు సంబంధించిన అన్ని వివరాలను ఆయన సభలో వివరించారు.కొన్ని గంటల పాటు ప్రయాణం.. గమ్యస్థానానికి చేరకుండానే వెనక్కి తిరిగిన విమానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఏవీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటి వరకు ప్రత్యేక సాయం... గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత,సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశామని ఆయన సోదాహరణగా గణాంకాలతో సహా వివరించారు.ఒక ఆట ఆడుకొంటున్నారు..ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి.. అలాగే ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయన్న కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి లోక్ సభ సాక్షిగా ప్రకటించారు. అయితే ఈ రుణాలకు సంబందించిన పంపిణీ ఇంకా జరగలేదని తెలిపారు. ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా..గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా..గ్రాంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు "కౌంటర్ పార్ట్ ఫండింగ్" సమకూర్చాలని కూడా నిర్ణయించామని ఆయ తెలిపారు.పండగ వేళ శ్మశానంలో..ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రుణ పరిమితిలో లెక్కించ కూడదని నిర్ణయించినట్లు ఆ సమాధానంలో ఆయన క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగ పర్యవేక్షణ జరుగుతుందని తన లిఖిత పూర్వక సమాధానంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.బీజేపీ ఎంపీ రిసెప్షన్ వేడుక.. అతిథులకు కీలక సూచన..గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా కేంద్రం నుంచి సహాయ సహకారాలు తీసుకోంటుంది. అలాగే ప్రపంచ బ్యాంక్ నుంచి నిధులు, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుంచి సైతం రుణాలు పొందేందుకు చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన అన్ని ఒప్పందాలు ఇప్పటికే ఖరారయ్యాయి.శివపార్వతుల ఆశీస్సులు పొందాలంటే ఇలా చేయాలి మరోవైపు ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే పునరుద్ఘాటించారు. అదీకాక.. గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి మూడురాజధానులంటూ ప్రకటన చేసి.. రాష్ట్రాభివృద్ధిని అధ:పాతాళానికి నెట్టేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు సారథ్యంలో వ్యూహాత్మకంగా అడుగు వేస్తోంది.

# అవయవ దానంపై అవగాహన అవసరం : ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల-నవభూమి :** అవయవ దానంపై అవగాహనతో ముగ్గరి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి మరణంలోను జీవించే ఉంటారని ఆమె బాపట్ల ప్రాంత వాసి కావటం గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బ్రెయిన్ డెడ్‌తో మృతిచెందిన బాపట్ల వివేకానంద కాలనీకి చెందిన మహిళ కొపనాతి వరలక్ష్మి మృత్యువుతో పోరాడి అలసిపోయారన్నారు.బతికే అవకాశం లేని విషాదకరమైన సమయంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన అవయవదానం ముగ్గురి ప్రాణాలు నిలబెట్టడం ఎంతో సంతోషంగా ఉన్నా,వరలక్ష్మి కన్నుమూయటం కలచి వేస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు.అచేతనావస్థలో ఉన్నా మరొకరి ప్రాణాలు నిలబెట్టగలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు.చనిపోయినా మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించటం కొద్ది మందికి మాత్రమే అటువంటి అవకాశం దక్కుతుందన్నారు. మరణం నుంచి జననంలోకి వచ్చి ఎందరికో పునర్జన్మనివ్వటం ఒక మహా సంకల్పంగా నిలిచిపోతుందని నరేంద్ర వర్మ అన్నారు.ఇటువంటి మహా దానమైన అవయవదానంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలన్నారు.అవయవ దానంపై అవగాహన పెరగాలన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి: సిపిఎం



**మాడుగుల మార్చి 10 నవభూమి :**మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీలో శివారు గొప్పూరు , తాడివలస గిరిజన గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సోమవారం ఖాళీ బిందెలు తలపై పెట్టుకోని మోకాళ్ళ పై కూర్చుని నిరసన తెలిపారు.వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇరట నరసింహామూర్తి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటి కోలాయి ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా నీరు అందించడం జరిగిందన్నారు.ఇంటింటి కొళాయిలు ఇచ్చినప్పటినుండి గొప్పూరు గ్రామానికి తాడివలస గ్రామానికి మంచినీరు రెండు రోజులు నుంచి నీరు రాలేదన్నారు. తరువాత మోటార్ ఆగిపోవడం నీరు రావడం లేదని మోటారు పని చేయక పోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గొప్పూరు తాడివలస గ్రామాలకు మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ ,సోలం మంగ , సోలం వరలక్ష్మి , సొలం రాము తదితరులు పాల్గొన్నారు.

# నల్లబర్లి పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి



**బాపట్ల - నవభూమి :** జిల్లాలోని అద్దంకి,పర్చూరు నియోజకవర్గంలోని రైతుల పండిరచిన నల్లబర్లి పొగాకు కొనుగోలు చేయుటకు జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పార్టీ బృందం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం,వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ జెడికి చెప్పి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ జిల్లాలో అద్దంకి ,పర్చూరు నియోజకవర్గంలో సుమారు 30 వేల ఎకరాల్లో నల్లబర్లి పొగాకు వేయటం జరిగిగిందని,ఎకరానికి రూ.1,50,000 వరకు పెట్టుబడి అయినదని,ప్రవేట్ కంపెనీ వాళ్ళు మంచి ధర ఇస్తామని ప్రోత్సహించినారన్నారు.ఈరోజు ఎక్కడ కూడా పొగాకు కొనుగోలు చేయని పరిస్థితిలో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు.మధ్య దళారులు క్వింటాకు నాలుగైదు వేల రూపాయలు కన్నా ఎక్కువ కొనే పరిస్థితి లేదన్నారు.జిల్లా అధికారులు ,జిల్లాలో ఉన్న మంత్రులు ముఖ్యంగా అద్దంకి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపి కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి అద్దంకి,పర్చూరు నియోజకవర్గాల్లో నల్లబర్లి పొగాకు వేసిన రైతులను ఆదుకోవాలని కోరారు.లేనిపక్షంలో రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కృష్ణమోహన్,జిల్లా కమిటీ సభ్యులు పి.కొండయ్య పాల్గొన్నారు.

# అవయవదానం ద్వారా అమరత్వం పొందిన కొపనాతి వరలక్ష్మి

### ఆర్డిఓ పి.గ్లోరియా



**బాపట్ల-నవభూమి :**అవయ వదానం ద్వారా కొపనాతి వరలక్ష్మి అమరత్వం పొందారని ఆమె మరణించిన చిరకాలం మన మధ్యనే జీవిస్తూ ఉంటుందని ఆర్డిఓ పి.గ్లోరియా పేర్కొన్నారు.అవయవ దానం చేసిన వరలక్ష్మి భౌతిక కాయానికి సోమవారం ఉదయం వివేకానంద కాలనీలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ,తహసీల్దార్ షేక్ సలీమా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తులు,కాలేయం,కిడ్నీలు దానం చేయడం ద్వారా మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.ఆమె భర్త వీర కుమార్,వరలక్ష్మి మామయ్య నరసింహారావు నిర్ణయం తీసుకుని,ఆమెను చిరంజీవిని చేశారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని, బ్రెయిన్ డెత్ సంభవించిన పరిస్థితుల్లో,అందరూ అవ యువదానానికి ముందుకు రావాలన్నారు.అవయవ దాత వరలక్ష్మి భర్త వీర కుమార్‌ను ఆర్డిఓ పి.గ్లోరియా శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శరీర,అవయవ దాతల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,సభ్యులు యాజలి భాస్కరరావు,యుటిఎఫ్ నాయకులు జడ వినయ్‌కుమార్,ఎంఎన్ఎస్ భారతి,ఉదయకుమారి, నూతలపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌డిఏ పిడి పద్మకు జేసి సన్మానం

**బాపట్ల - నవభూమి :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వయం సహాయక సంఘాల ద్వారా సైనిక సంక్షేమం కోసం డిఆర్డిఏ బాపట్ల జిల్లా పిడి పద్మ జిల్లా నుంచి రూ 10.30 లక్షలు సేకరించి చెక్కు రూపంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జ్కెన్‌కు సోమవారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి గుణశీలతో కలిసి అందజేశారు చేశారు.ఈ సందర్భంగా జేసీ ప్రఖర్ జ్కెన్ పిడి పద్మ దృశాలువాతో సన్మానించి మెమెంటో ప్రశంసాపత్రం అందజేశారు. పీడీతో పాటు పలువురు ఏపిఎం,ఏసీలను అభినందించారు.

